
# సంగ్రహణాత్మక మదింపు - 2 - 2016 - 2017
# సాంఘికశాస్త్రం
# (తెలుగు మీడియం)
## SET - I

**తరగతి : 6** **మూల్యాంకనా సూత్రాలు**

**పార్టు - ఎ**

### SECTION - I

1. సలకంచెరువు గ్రామం పీఠభూమి భూస్వరూపానికి సంబంధించినది. అనంతపురం జిల్లాలోని సింగనమల మండలంలో ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమప్రాంతం పీఠభూమి భూస్వరూపానికి చెందినది. 2మా॥
2. F.C.I : Food Corporation of India భారత ఆహార సంస్థ 2మా॥
3. 

గ్లోబు చిత్రపటం 1మా॥
భూమద్యరేఖ 1మా॥
4. మా ప్రాంతంలొ వివిధ మతాలు ప్రజలు జరుపుకునే పండుగల జాబితా
   1. హిందువులు – సంక్రాంతి, దసరా, దీపావళి, వినాయకచవితి 1మా॥
   2. ముస్లింలు – రంజాన్, బక్రీద్, మొహర్రం ½మా॥
   3. క్రైస్తవులు – క్రిస్‌మస్, గుడ్‌ఫ్రైడే ½ మా॥

### SECTION - II

5. సూర్యుడు ఎల్లప్పుడూ తూర్పున ఉదయిస్తాడు. కారణాలు:
   1. సూర్యుడు ఉదయించడం, అస్తమించడం అని ఉండదు 1½మా॥
   2. సూర్యుడు కదలకుండా ఉండగా భూమి పడమర నుండి తూర్పుకు తిరుగుతూ, సూర్యుని చుట్టూ తిరుగుతోంది. 2మా॥
   3. అందువల్ల భూమి పై సూర్యుడు ముందుగా తూర్పున ఉదయిస్తాడు. ½మా॥
6. (అ) భారతదేశంలో పురుషుల అక్షరాస్యత రేటు అధికంగా ఉంది. 1మా॥
   (ఆ) 2011 జనాభా లెక్కల ప్రకారము పురుషుల అక్షరాస్యత శాతము: 76% 1మా॥
   (ఇ) 2011 జనాభా లెక్కల ప్రకారము స్త్రీల అక్షరాస్యత శాతము : 60% 1మా॥
   (ఈ) 1991 సం॥లో స్త్రీ, పురుషుల మధ్య అక్షరాస్యత లో గల తేడా : 22% 1మా॥
7. అడవులను విచక్షణారహితంగా నరకడం వల్ల వాటి విస్తీర్ణం తగ్గుతుంది. నివారణ చర్యలు
   1. అడవులను పెంచడం ½మా॥
   2. వివిధ పథకాల ద్వారా అటవీ వనరులను సర్వే చేయడం, అడవులను అభివృద్ధి చేయడం, రక్షిత తోటలు పెంచడం 1మా॥
   3. చెట్లు పెరుగుదలకై సామాజిక అడవుల పెంపకాన్ని విస్తృత పరచటం 1మా॥
   4. వనమహోత్సవాలు నిర్వహించటం ½మా॥
   5. అడవులను నరికివేసే వారిపట్ల కఠిన చట్టాలు అమలుపరచడం 1మా॥
8. నేను స్థానిక సంస్థలో సభ్యుడైతే

1. “మచి నీరు సరఫరా” అందరికీ చేరేలా కృషి చేస్తాను 1మా॥
2. వీధి దీపాలు సక్రమంగా వెలగని పరిస్థితి నుండి మా ప్రాంతాన్ని చక్కని వెలుగులు అందించే నివాసప్రాంతంగా తయారు చేస్తాను. 1మా॥
3. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణాలకు, రోడ్ల నిర్మాణాలకు కావల్సిన ప్రణాళికలు పై ప్రశ్నిస్తాను. 1మా॥
4. పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం గూర్చి మా ప్రాంతంలో పూర్తి అవగాహన కల్పిస్తాను. 1మా॥

9. 1. అశోకుడు భారతదేశ చక్రవర్తులలో గొప్పవాడు 1మా॥
2. కళింగయుద్ధలంలో గెలిచినప్పటికీ జరిగిన హింస, రక్తపాతం చూసి ఇకముందు యుద్ధం చేయనని ప్రకటించాడు. 1మా॥
3. ప్రజలకు అవసరమైన రోడ్లు, బావులు,సత్రాలు, వైద్య సదుపాయాలు కల్పించాడు. 1మా॥
4. బానిసలను, సేవకులను, సౌమ్యంగా చూడాలని, పెద్దలను గౌరవించాలని అన్ని జీవుల పట్ల దయతో ఉండాలని చెబుతూ ఆచరించిన భావితరాలకి ఆదర్శప్రాయమైన రాజుగా ఖ్యాతికెక్కిన చక్రవర్తి అశోకుడు. 1మా॥

## SECTION - III

10**(ఎ)** 1. కొన్నివేల సంవత్సరాల క్రితము మానవులు అడవులలో దొరికే ఫలాలు, పుష్పాలు, దుంపలు, వేర్లు తిని బ్రతికేవారు. 1మా॥
2. ఆది మానవుడు పంటలు పండించడం, జంతువులను మచ్చిక చేసుకోవడం తెలియదు. 1మా॥
3. ఆది మానవుల మొదట్లో రాళ్ళు, ఎముకలు, కొయ్యతో చేసిన ఆయుధాలు, పనిముట్లు, ఉపయోగించేవారు 1
4. ఆది మానవులు నిప్పును కనుక్కోవడంతో వారి జీవితాల్లో గొప్ప మార్పు వచ్చింది. ఆహారాన్ని కాల్చుకుని తినడం మొదలు పెట్టినారు. 1మా॥
5. ఆది మానవుల చిన్నచిన్న గుంపులుగా, గుహలలో చెట్లు లేదా రాళ్ళ నీడలో నివసించేవారు 1మా॥
6. సంచార జీవితం గడిపేవారు. 1మా॥
7. వేటాడిన సంఘటనలు, జంతువులను, గుహల గోడలపై, రాతి స్థావరాలపై చిత్రించేవారు 1మా॥
8. వృక్షాలను, జంతువులను, నదులను పూజించుతూ దొరికిన ఆహారాన్ని పంచుకొని తినేవారు. 1మా॥

**లేదా**

**(బి)** మాన చిత్రంలో ఈ క్రింది అంశాలు ముఖ్యమైనవని నేను అనుకుంటున్నాను.

(అ) దిక్కులు

(ఆ) స్కేలు లేదా మాన చిత్రంలో దూరం

(ఇ) చిహ్నాలు

**(అ)దిక్కులు:–** సాధారణంగా మానచిత్రాలలో ఉత్తరదిక్కు పైన ఉండేవిధంగా, దక్షిణ దిక్కుకు కిందకు ఉండేవిధంగా తయారుచేస్తారు. ఉత్తర దిక్కును బాణం గుర్తుతో సూచిస్తారు.

**(ఆ)స్కేలు:–** మాన చిత్రం ఏస్కేలుతో తయారుచేశారో దానిపైన రాసి ఉంటుంది. దీని ఆధారంగా మానచిత్రంలోని దూరాలను కొలిచి భూమిపైన గల వాస్తవ దూరాన్ని కనుక్కొంటాం.

**(ఇ)చిహ్నాలు:–** మాన చిత్రాలు చిన్నవి కాబట్టి వాస్తవంగా ఉన్న వాటిని ఆదేవిధంగా చిత్రించలేం. కాబట్టి వీటి తయారీలో చిహ్నాలు ఉపయోగిస్తాం. ఉదా: పాఠశాల, బస్టాండ్, గుడి, నివాసాలు, చెరువులు మొ॥నవి సాధారణంగా మానచిత్రాలు తయారుచేసే వాళ్ళు వాళ్ళ అవసరాలకు అనుగుణంగా సరైన చిహ్నాలు రూపొందించుకొంటారు.

11(ఎ) 1. గిరిజన కుటుంబాలలో పురుషులకు నిర్ణయాధికారం ఎక్కువగా ఉంటుంది. 1మా॥

2. ప్రతీ కుటుంబము సమాజ వ్యవహారాలలో బాధ్యతాయుతంగా, సమర్ధవంతంగా పాలు పంచుకుంటుంది. 2

3. గ్రామపెద్ద తన అధికారాన్ని పంచ్ లేదా పురుషుడు యజమానిగా వారితో ఏర్పడిన మండలి నుంచి పొందును.

4. గ్రామపెద్ద ఎవరికి అనుకూలంగా గాని, వ్యతిరేకంగా గాని ఉండకుండా గ్రామంలోని అందరి అభిమానాన్ని పొందవలసి వుంటుంది. 1మా॥

5. మంచి నాయకత్వ లక్షణాలు కలిగి తెగలకు సేవచేసే వ్యక్తిగా ఉండాలి 1 మా॥

6. అదేవిధంగా ఇతడు తెగకు చేస్తున్న సేవలకు ఇతనికి కొన్ని ప్రత్యేక సదుపాయాలు ఉంటాయి. ఇతని పొలంలో తెగవారు ఉచితంగా పనిచేస్తారు. 1మా॥

7. గిరిజన సమాజములో ఉన్న నాటి సామాజిక పరిస్థితులు సామాజిక సమైక్యతను, పరిపాలనారీతులను ఎంతగానో ప్రభావితం చేసాయి అనుటలో వారి జీవన విధానము ఈనాటికీ ప్రశంసించేటటువంటి విధానంగా ఉండడమే.

**లేదా**

**(బి)** మహాజనపద కాలం నాటి చేతి వృత్తులలో

1. (అ) కమ్మర్లు

(ఆ) కుమ్మరి

(ఇ) వడ్రంగులు

(ఈ) నేత పనివారు మొ॥ వారు తమ తమ వృత్తులలో నైపుణ్యం కల్గిన వారే. 2మా॥

2. వీరు విభిన్న రకాల ఉత్పత్తులను తయారు చేసేవారు. కుండలు, గృహసామాగ్రి, గొడ్డళ్ళు, దుస్తులు వంటివి తయారు చేసారు. 2మా॥

3. గృహపతులుకి ఈ వృత్తి నైపుణ్యదారులు ఇచ్చిన ఉత్పత్తులను అందించేవారు. దీనికి బదులుగా ధాన్యాన్ని పొందేవారు. 2మా॥

4. నాటి సమాజంల గృహపతులు – వృత్తి నైపుణ్యదారుల మధ్య సుహృదయ భావ సంబంధాలు ఉన్నయని చెప్పకతప్పదు. 2మా॥

12(ఎ) (అ) గ్రామ పంచాయితీ అధ్యక్షుడు సర్పంచ్ 2మా॥

(ఆ) రోడ్ల కాలువల నిర్మాణం, వీధులను శుభ్రపరచడం 2మా॥

(ఇ) గ్రామ పంచాయితీ ఇంటి పన్ను విధించడం, భూమిశిస్తు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే గ్రాంట్లు ప్రధాన నిధులు 2మా॥

(ఈ) గ్రామ పంచాయితీ సమావేశానికి సగం మంది సభ్యులు హాజరవ్వాలి 2మా॥

**లేదా**

**(బి)** (ఎ) నాయుడుపల్లి చిత్రకళాస్థావరం ప్రకాశం జిల్లాలో కలదు.

(బి) చిత్తూరు జిల్లాలో శ్రీకాళహస్తి చిత్ర కళాస్థావరంగా గుర్తించబడింది.

(సి) వినుకొండ చిత్రకళా స్థావరం గుంటూరు జిల్లాకు సంబంధించినది.

(డి) ఆంధ్రప్రదేశ్ అత్యధిక రాతి చిత్ర కళాస్థావరాలు కల్గిన జిల్లా కర్నూలు

13. **(ఎ అండ్ బి) మ్యాప్ పాయింట్ ......**

**పార్టు - బి**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 14(బి) | 15(డి) | 16(డి) | 17(బి) | 18(డి) | 19(సి) | 20(ఎ) |
| 21(సి) | 22(సి) | 23(డి) | 24(బి) | 25(ఎ) | 26(సి) | 27(సి) |
| 28(బి) | 29(సి) | 30(డి) | 31(ఎ) | 32(ఎ) | 33(సి) | |